# అవిశ్వాస తీర్మానం

భారత అత్యున్నత శాసన వ్యవస్థ పార్లమెంట్. 1919 చట్టం ద్వారా ప్రవేశపెట్టిన ద్విసభా విధానాన్ని కొనసాగిస్తూ 1935 చట్టం ద్వారా కేంద్ర శాసనసభకు స్పష్టత చేకూరింది. సమాఖ్య ప్రభుత్వ లక్షణాలు ఉన్నందున ఎగువసభ అయిన రాజ్యసభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించగా లోక్‌సభ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. 79వ అధికరణ భారత పార్లమెంట్ నిర్మాణం గురించి పేర్కొంటోంది. రాజ్యసభ, లోక్‌సభ, రాష్ట్రపతిని పార్లమెంట్‌గా పేర్కొంటాం. 80వ అధికరణ రాజ్యసభ, 81వ అధికరణ లోక్‌సభ నిర్మాణం గురించి పేర్కొంటున్నాయి. రాజ్యసభ, లోక్‌సభలకు ఆ పేర్లను సూచించినవారు లోక్‌సభ మొదటి స్పీకర్ జి.వి. మౌలంకర్. భారతదేశ పరిపాలనకు సంబంధించి కేంద్ర, ఉమ్మడి జాబితాల్లో పేర్కొన్న; అవశిష్ట అంశాలపై శాసనాలను పార్లమెంట్ రూపొందిస్తుంది. 1952లో ఏర్పడిన మొదటి పార్లమెంట్‌లో లోక్‌సభ సభ్యుల సంఖ్య 489 కాగా ప్రస్తుతం 545 సభ్యులు ఉన్నారు. వీరిలో ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను రాష్ట్రపతి నియమిస్తారు. ఎగువసభ (రాజ్యసభ)లో గరిష్ఠంగా 250 మంది సభ్యులకు అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతం 245 సభ్యులు మాత్రమే ఉన్నారు. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయడం, సభను దీర్ఘకాలికంగా వాయిదా వేయడం, సభను రద్దు చేయడం ఈ అధికారాలన్నీ రాష్ట్రపతికి ఉన్నాయి. దేశంలో 1952 మొదటి సాధారణ ఎన్నికలు మొదలుకొని ఇప్పటిదాకా 15 సార్లు ఎన్నికలు జరిగాయి. వీటిలో ఐదు మధ్యంతర ఎన్నికలు. 71.4 కోట్ల ఓటర్లు ఉన్న భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. 15వ పార్లమెంట్‌కు 59 మంది మహిళా ప్రతినిధులను ఎన్నుకోవడం, లోక్‌సభకు మీరాకుమార్‌ను స్పీకర్‌గా ఎంపిక చేయడం మహిళా సాధికారత దశాబ్దానికి సార్థకతను చేకూర్చాయి. దేశాధిపతిగా ప్రతిభా పాటిల్‌ను 2007లోనే ఎన్నుకొన్నాం.

**1. లోక్‌సభ, రాజ్యసభలకు రాష్ట్రపతి నామినేట్ చేసే సభ్యుల సంఖ్య?**
**(డీవైఈఓ-2008)**

ఎ) 16 బి) 10 సి) 14 డి) 12

**సమాధానం: సి**

**వివరణ:** రాజ్యసభకు రాష్ట్రపతి సాహిత్యం, కళలు, సైన్స్, సామాజిక సేవల్లో విశిష్ట సేవలందించిన 12 మంది వ్యక్తులతోపాటు, 331 అధికరణ ప్రకారం లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను ఎంపిక చేస్తారు. 14 మంది సభ్యులను నియమిస్తారు.

**2. కింది వ్యాఖ్యలు పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?**
**(సివిల్స్-2004)**

- 1 స్పీకర్ లోక్‌సభను వాయిదా వేయగల అధికారం, సైనిడై చేయగలరు. కాని సభను సమావేశపరిచే అధికారం, ప్రోరోగ్ దీర్ఘకాలిక వాయిదా వేసేది రాష్ట్రపతి.
- 2 లోక్‌సభ కాలపరిమితి ఐదేళ్ల ముగిసిన తర్వాత, ఆ కాలంలో పొడిగించిన కాలపరిమితి ముగిసిన తర్వాత రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేస్తారు.
- 3. లోక్‌సభ రద్దైనప్పటికీ స్పీకర్ పదవి రద్దు కాదు. కొత్త లోక్‌సభ మొదటి సమావేశం జరిగే దాకా పదవిలో కొనసాగుతారు.

ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 3 డి) 1, 2, 3

**సమాధానం: డి**

**3. కింది వాటిని పరిశీలించండి. (సివిల్స్-2003)**

- 1. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అవకాశం కల్పించే అధికరణ 108.
- 2. పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశం మొదటిసారి 1961లో జరిగింది.
- 3. రెండో సంయుక్త సమావేశం బ్యాంకింగ్ సర్వీస్ కమిషన్ నిబంధనల చట్టం గురించి నిర్వహించారు.

ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 3 డి) 1, 2, 3

**సమాధానం: డి**

**వివరణ:** రాష్ట్రపతి 108 అధికరణ ప్రకారం ఉభయసభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు. ఇప్పటిదాకా 3 సార్లు ఈ సమావేశం జరిగింది. 1961లో వరకట్న నిషేధ చట్టం, 1978లో బ్యాంకింగ్ సర్వీస్‌ల నిబంధనల చట్టం, 2002లో POTA చట్టం ఆమోదించడం కోసం సంయుక్త సమావేశం నిర్వహించారు.

**4. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి ఎంతమంది సభ్యులు సమర్థించాలి? (గ్రూప్-2, బి, 1993)**

ఎ) సభ్యుల్లో 2/3వ భాగం బి) 50 మంది
సి) 80 మంది డి) 60 మంది

**సమాధానం: బి**

**వివరణ:** లోక్‌సభలో మాత్రమే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలి. 50 మంది సభ్యులతో తీర్మాన నోటీసును 14 రోజుల ముందు లోక్‌సభ స్పీకర్‌కు ఇవ్వాలి. అవిశ్వాస తీర్మానానికి ఎలాంటి కారణాలూ పేర్కొవాల్సిన అవసరం లేదు. ఈ తీర్మానం సాధారణ మెజారిటీతో నెగ్గితే ప్రభుత్వం రాజీనామా చేయాలి.

**5. పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా లోక్‌సభలో వీగిపోవడం వల్ల సాధ్యం కానిదెప్పుడు? (గ్రూప్-2, 2000)**

ఎ) 1979 బి) 1963 సి) 1989 డి) 1958

**సమాధానం: బి**

**వివరణ:** భారత లోక్‌సభలో మొదటి అవిశ్వాస తీర్మానం నెహ్రూ ప్రభుత్వంపైనే ప్రవేశపెట్టినప్పటికీ తగిన మెజారిటీ లేకపోవడం వల్ల అది సఫలం కాలేదు.

**6. భారత ప్రధానమంత్రి పార్లమెంట్ ఎగువ సభకు చెందితే?**
**(గ్రూప్-2, 2003)**

ఎ) విశ్వాస తీర్మాన సందర్భంలో తనకు అనుకూలంగా ఓటు

వేసుకోలేరు

బి) దిగువసభలో బడ్జెట్ మీద ప్రసంగించలేరు

సి) ఎగువసభకు ప్రకటన చేయగలరు

డి) దిగువసభలో సభ్యుడు కావాలి

**సమాధానం: ఎ**

**వివరణ:** పధానమంత్రి రాజ్యసభ సభ్యుడైతే విశ్వాస తీర్మానంపై ఓటేసే అవకాశం ఉండదు. 88వ అధికరణను అనుసరించి ప్రధాన మంత్రితో సహామంత్రులెవరైనా ఏ సభా సమావేశం లోనైనా పాల్గొన వచ్చు. తీర్మానాలు ప్రవేశపెట్టొచ్చు. చర్చలో సమాధానాలూ ఇవ్వొచ్చు. కానీ ప్రాతినిధ్యం వహించే సభలో మాత్రమే ఓటు వేయాలి. విశ్వాస తీర్మానం లోక్‌సభలో ప్రవేశ పెట్టడం వల్ల రాజ్యసభ సభ్యుడైన ప్రధాని మన్మోహన్‌సింగ్ తీర్మానంపై ఓటు వేసుకోలేకపోయారు.

**7. భారత రాజ్యాంగ సవరణ బిల్లును మొదట ఎక్కడ ప్రవేశపెడ తారు? (గ్రూప్-2, 2003)**

ఎ) రాష్ట్రాల శాసనసభల్లో బి) లోక్‌సభ, రాజ్యసభ

సి) రాష్ట్రపతి దగ్గర డి) లోక్‌సభలో మాత్రమే

**సమాధానం: బి**

**వివరణ:** రాజ్యాంగ సవరణ బిల్లులను రాజ్యసభ, లోక్‌సభల్లో ఎందు లోనైనా ప్రవేశపెట్టొచ్చు. రాజ్యాంగ సవరణ అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాష్ట్రపతి అనుమతి లేకుండానే రాజ్యాంగ సవరణ బిల్లులు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టొచ్చు. రాష్ట్రాల శాసనసభల్లో మొదట ప్రవేశ పెట్టే అవకాశం లేదు.

**8. పార్లమెంట్ ఆర్థిక కమిటీలు ఎవరి ఆజ్ఞ, మార్గదర్శకత్వంలో పని చేస్తాయి. (గ్రూప్-1, 1990)**

ఎ) పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి

బి) రాజ్యసభ చైర్మన్

సి) ప్రధానమంత్రి డి) లోక్‌సభ స్పీకర్

సమాధానం: డి

**వివరణ:** పార్లమెంట్ నుంచి ఏర్పడే ఆర్థిక కమిటీలు మూడు. అవి.. ప్రభుత్వ ఖాతాల సంఘం, అంచనాల సంఘం, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ. ఈ మూడు కమిటీలూ లోక్‌సభ స్పీకర్ నేతృత్వంలోనే పని చేస్తాయి.

**9. లోక్‌సభ స్పీకర్‌కు సంబంధించి కింది వాటిలో ఏది నిజం? (సివిల్స్ -1993)**

ఎ. స్పీకర్ రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకు పదవిలో ఉంటారు.

బి. లోక్‌సభలో సభ్యులు కావాల్సిన అవసరం లేదు. స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత సభ్యుడు కావొచ్చు.

సి. లోక్‌సభ మధ్యంతరంగా రద్దైతే స్పీకర్ పదవి కోల్పోతారు.

డి. స్పీకర్ రాజీనామా చేయాలనుకుంటే రాజీనామా పత్రాన్ని డిప్యూటీ స్పీకర్‌కు అందజేయాలి.

సమాధానం: డి

**వివరణ:** లోక్‌సభ స్పీకర్ లోక్‌సభ సభ్యులతో ఎన్నికవుతారు. సభ్యుల విశ్వాసం ఉన్నంతవరకు పదవిలో కొనసాగుతారు. లోక్‌సభ రద్దైన ప్పటికీ స్పీకర్ పదవి పోదు. రాజీనామాను డిప్యూటీ స్పీకర్‌కు అంద జేయాలి.

**10. ఈ కింది వాటిలో ఒక సందర్భాన్ని మినహాయించి మిగతా సంద ర్భాల్లో పార్లమెంట్ సభ్యుడు తన సభ్యత్వాన్ని కోల్పోతాడు. సభ్యత్వాన్ని కోల్పోని సందర్భం ఏది?**

ఎ. మానసిక స్థితి ఆరోగ్యకరంగా లేదని కోర్టు నిర్ధారిస్తే

బి. దివాలా తీసినట్లు నిర్ధారణైతే

సి. స్వచ్ఛందంగా వేరే దేశ పౌరసత్వాన్ని పొందితే

డి. మద్యానికి బానిసైతే

సమాధానం: డి

**వివరణ:** దివాలా తీసిన వ్యక్తులు, మానసికంగా మతిస్థిమితాన్ని కోల్పోయినవారు సభ్యత్వాన్ని కోల్పోతారు. భారతీయ పౌరుడు కావడం పార్లమెంట్ సభ్యత్వానికి తప్పనిసరి. భారత పౌరసత్వాన్ని వదులుకున్నవాళ్లు పార్లమెంట్‌లో సభ్యత్వాన్ని కోల్పోతారు.